# Trotsky's 'Exile' and Social Democracy

# ట్రాట్స్కీ ప్రవాసమూ- సోషల్ డెమోక్రసీ(సామాజిక ప్రజాస్వామ్యం)

**క్లార జెట్కిన్**

1928, **ఫిబ్రవరి** 17

రెండవ అంతర్జాతీయ సంస్థ సోవియట్ యూనియన్ కు వ్యతిరేకంగా బహిరంగ సమీకరణ చేస్తున్నది, లేదా ఇంకా చాలా ఖచ్చితంగా చెప్పాలంటే: ఇది కార్మికవర్గ నియంతృత్వ రాజ్యానికి వ్యతిరేకంగా తన నిరంతరాయ ప్రచారాన్ని, హింసను పెంచుతున్నది. కార్మికవర్గ ప్రధాన శత్రువుల బలవంతపు, వేటాడే గొంతులను ఎక్కడైతే అనుమానంతో, నిరసన పూర్వకంగా చూస్తారో, ఆ ప్రాంతాలలో చాంబర్లిన్ మరియు ఇతర సామ్రాజ్యవాద నాయకుల కుట్రలలో కలిసి పనిచేయడానికి ఇది ప్రయత్నిస్తున్నది. రెండవ అంతర్జాతీయ సంస్థ, సోవియట్ యూనియన్ ను అలా వ్యతిరేకించడానికి అంతర్జాతీయ కార్మికవర్గాన్ని చేయడంలో, తానే కల్పించిన సాకుకు అతుక్కుపోయి అది తన పెట్టుబడిదారీ ప్రభువుల, యజమానుల ప్రమాణాలకు అనుగుణంగా ఉంటుంది. "బోల్షెవిజం" యొక్క ముప్పును ఎదుర్కోవడానికి తెలివిగా తాజాగా బహిష్కరణ పద్ధతులను, ఏ అవసరమూ లేకుండానే అన్నిటినీ నమ్మే అమాయకుల కళ్ళ ముందు అటువంటి నీడను చిత్రించడానికి, సోవియట్ కమ్యూనిస్టు పార్టీలోని ప్రతిపక్షవాద నాయకులు, రెండవ అంతర్జాతీయ సంస్థకు సులభం చేశారు.

మెజారిటీ నాయకులకు, రాజకీయాలకు వ్యతిరేకంగా రెండేళ్ళుగా అది చేస్తున్న ఉద్వేగభరితమైన పోరాటాలు, తప్పుడు సమాచారం, నిందలు, వెగటుపుట్టించే వక్రీకరణలు, అనుమానాలతో నిండి ఉన్నాయి. ట్రాట్స్కీ, జినోవీవ్ల నమ్మకమైన అనుచర బృందం వీటిని స్వీకరించి చాలా స్థూలంగా, ముతకగా, అతిశయోక్తులతో, విదేశాలలో ప్రచారంలో పెట్టడం, సోవియట్ యూనియన్లోని, ప్రపంచ కార్మికవర్గ విప్లవమంటే భయపడే, ద్వేషించే, దానిని ఊపిరాడకుండా చేసి చంపాలనుకునే వారందరికీ స్వర్గం నుండి వచ్చిన బహుమతి. వారు చురుకుగా వాటిని స్వీకరించి, ఉపయోగించుకున్నారు. ప్రతిపక్ష వాదులు స్టాలినిస్టులనూ, వారి సోషలిస్టు నిర్మాణాన్నీ, పార్టీతో పాటూ

మొత్తంగా కార్మికవర్గ నియంతృత్వాన్ని, ప్రపంచంలో మొట్టమొదటి కార్మికవర్గ జాతీయ రాజ్యాన్ని దుమ్మెత్తి పోసి, అపఖ్యాతిపాలు చేశారు. అత్యధిక మెజారిటీతో పార్టీ చేసిన తీర్మానాల, మరియు శ్రామిక జనుల తీర్పు ముందు, జినోవీవ్, కామినేవ్ మరియు రష్యన్ ప్రతిపక్ష నాయకులు చాలామంది సంపూర్ణంగా లొంగిపోయారనే వాస్తవాన్ని విప్లవ ప్రతీఘాత వంశం నిర్లక్ష్యంగా పక్కకు నెడుతున్నది. వారు తమ సంస్థాగత కక్ష సాధింపును వదులుకోవడమే కాదు తమ కార్యక్రమ గత డిమాండ్లను కూడా, అంటే పార్టీ నాయకత్వం యొక్క రాజకీయ విధానానికి, సోషలిస్టు నిర్మాణ పంథాకు అనుకూలంగా తమ సైద్ధాంతిక దృక్పథాన్ని కూడా వదులుకున్నారు. దారితప్పిన కొడుకు తండ్రి ఇంటికి (చివరకు)(WKP) ప్రపంచ కమ్యూనిస్టు పార్టీ లోకి రావడానికి చేస్తున్న ప్రయత్నాన్ని ఎవరేవిధంగా అంచనా వేసినా, సోవియట్ యూనియన్ లోపలా,

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం లోపలా ఉన్న ప్రతిపక్షవాదులను అధిగమించడానికి, వారు ముక్కచెక్కలవడం, విచ్ఛిన్నమవడం, చిన్నాభిన్నమవడం, వారి పశ్చాత్తాపం, తిరోగమనం ముఖ్యం. పార్టీ నాయకత్వానికీ, దాని రాజకీయ విధానాలకూ వ్యతిరేకంగా ఎంతటి పెళుసైన, అసంబద్ధమైన పునాదులపై ఘర్షించే ఫిరంగులను ప్రతిపక్షవాదుల మొహరించారో సుస్పష్టమే. ఒక వ్యవసాయక దేశంలోని కార్మికవర్గ ప్రభుత్వం యొక్క సామాజిక వాస్తవికతపై ఆధారపడి, ప్రతిపక్షవాదుల వాదనలు లేవు. అంతర్జాతీయ విప్లవం యొక్క సిద్ధాంతం మరియు ఆచరణలకు వ్యతిరేకంగా రెండవ అంతర్జాతీయ సంస్థ ప్రముఖులు జరుపుతున్న అవమానకరమైన ప్రచారానికి నకిలీ మద్దతుకు ఏకైక సాక్షులుగా ట్రాట్స్కీ, ప్రతిపక్షం లోని అతని మిత్రులూ నిలిచారు.

విప్లవం యొక్క విజయాన్ని సోషలిస్టు విప్లవంలోకి మార్చడాన్ని అడ్డుకోవడానికి, తమ కార్యకలాపాల ద్వారా పార్టీ యొక్క సంస్థాగత మరియు సైద్ధాంతిక ఐక్యతను మరియు సమైక్యతను దెబ్బతీస్తున్నది, ఆ విధంగా సోవియట్ ప్రభుత్వాన్ని దెబ్బతీస్తున్న ప్రతిపక్ష శక్తులపై కార్మికవర్గ నియంతృత్వం తన పూర్తి శక్తిని మళ్ళించాలని 15వ మహాసభ ముగింపు సమయంలో సందేహం ఏమీ లేకుండా స్పష్టమయ్యింది. వారి గొప్పతనానికి, గత ఘన చరిత్రకు, వెన్నెముకలేనివానిలా లొంగకుండా, వ్యక్తులతో సంబంధం లేకుండా కార్మికవర్గ నియంతృత్వం తన చారిత్రిక కర్తవ్యాన్ని నిర్వహించాలి. ట్రాట్స్కీ నాయకత్వంలో ప్రతిపక్ష శక్తుల ఒక సమూహం పార్టీకి వ్యతిరేకంగా తమ పోరాటాన్ని కొనసాగిస్తున్నదని వివాదరహిత వాస్తవాలు నిరూపించాయి. ప్రస్తుత పరిస్థితులలో వచ్చిన కొన్ని క్షణిక ఇబ్బందులను ఉపయోగించుకొని పార్టీయేతర కార్మికులను ఈ పోరాటంలోకి లాగాలని, ఆ పోరాటాన్ని దేశ సరిహద్దుల వెలుపలకు తీసుకువెళ్ళాలని ఒక క్రమపద్ధతిలో వారు ప్రయత్నిస్తున్నారు. ట్రాట్స్కీ, అతని స్నేహితులూ చాలా అనుభవజ్ఞులైన, చైతన్యవంతులైన రాజకీయవేత్తలు. తాము ఆ విధంగా ముందుకు సాగడం

వలన దేనిని ప్రమాదంలోకి నెడుతున్నారో వారికి బాగా తెలుసు. దివాలా తీసేవారి నిరాశా మనస్తత్వంతో, అవివేక పూర్వకమైన దుస్సాహసంతో ఆఖరి ప్రయత్నంగా ప్రతిదానినీ ప్రమాదకరంగా ఫణంగా ఒడ్డారు. అదృష్టాన్ని వెతుక్కునే జూదంలో ఎదురయ్యే ఆకస్మిక పరిస్థితులకు మాత్రమే కాక ప్రపంచంలోనే మొట్టమొదటి కార్మిక రాజ్యం యొక్క బలమైన చట్టబద్ధతకు కూడా వ్యతిరేకంగా వారు ఉన్నారు. ఇది ట్రాట్స్కీ, అతని మిత్రులకు వ్యతిరేకంగా చట్టాన్ని అమలుజరిపి వారిని దేశం నుండి బహిష్కరించేటట్లు చేసింది.

కార్మికవర్గ ప్రభుత్వానికీ, దాని సోషలిస్టు నిర్మాణానికీ వ్యతిరేకంగా సరిదిద్దలేని  విషతుల్యమైన శత్రుత్వ వాతావరణంలో, బాల్డ్విన్, చాంబర్లిన్ తదితరులతో ప్రతీఘాత విప్లవ ఐక్యసంఘటన కట్టి రెండవ అంతర్జాతీయ సంస్థ , సోవియట్ యూనియన్ కు వ్యతిరేకంగా ప్రపంచ కార్మికులను ప్రేరేపించడానికి, ట్రాట్స్కీ మరియు అతని మిత్రుల కేసును తన చేతిలోకి తీసుకుంది. ఎవరి ప్రయోజనం కోసం సంఘీభావం అవసరమో, వారి ప్రయోజనాలను, విడివిడిగా పెట్టుబడిదారీ పితృదేశాలలోని జాతీయ బూర్జువావర్గ లాభాల కోసం రెండవ అంతర్జాతీయ సంస్థ తన పాదాల క్రింద నలిపివేస్తున్నదో ఆ అంతర్జాతీయ కార్మికవర్గాన్ని, అంతర్జాతీయ కార్మికవర్గ విప్లవం యొక్క మొట్టమొదటి సృష్టి, వారి ప్రయోజనాలకై ఈ సంఘీభావం యొక్క మొదటి చారిత్రిక అభివ్యక్తీకరణ మరియు వాస్తవానికి అత్యంత నమ్మకమైన, ప్రాణాలకు తెగించి రక్షించే రక్షకుడు, యోధుడూ అయిన సోవియట్ యూనియన్ కు వ్యతిరేకంగా నిలపడానికి రెండవ అంతర్జాతీయ సంస్థ ప్రయత్నిస్తున్నది.

మెక్ డోనాల్డ్, పాల్ బొంకూర్, హిల్ఫర్డిన్గ్, ఫ్రిట్జ్ అడ్లెర్, మరి ఇతర వివిధ రకాలవారు తమ వేటకు వాడుకున్న ఒటి చప్పుళ్ళను చేసే జేబుసంస్థ, సోషలిస్టు కార్మిక అంతర్జాతీయసంస్థ కార్యనిర్వాహకవర్గం నియమించిన “రాజకీయ ఖైదీల స్థితిగతులపై విచారణకు” నియమించిన విచారణా కమిషన్. ట్రాటస్కీని అతని సన్నిహిత రాజకీయ సహచరులను దేశబహిష్కరణ చేయడంపై, జర్మను రీచ్ స్టాగ్ (పార్లమెంటు)కు చెందిన కమిషన్ సభ్యుడు క్రిస్పిఎన్, కమిషన్ అధ్యక్షుడైన బెల్జియన్ సెనేట్ సభ్యుడు (ఎగువ సభ సభ్యుడు) డి బ్రౌకెర్ లు తమ తీవ్రమైన ఆగ్రహాన్ని వెళ్లగక్కుతూ సోవియట్ కేంద్ర కార్యనిర్వాహకవర్గ కమిటీ అధ్యక్షుడైన కామ్రేడ్ కాలినిన్ కు  ఈ విధంగా వ్రాశారు: “భావప్రకటనా స్వేచ్ఛ లేని, ప్రతిదానినీ మీ ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అణచివేసే మీ వ్యవస్థకు ఇవి సూచనలు” – కావున అవి కాలినిన్ చెవినబడతాయి.

ద హాంబర్గ్ “ఎకో” అనే పత్రిక ఫిబ్రవరి 5 న సంచలనాత్మక పతాక శీర్షికన “రష్యాలో రాజకీయ బీభత్సం – వర్కర్స్ ఇంటర్నేషనల్ యొక్క ఒక ప్రణాళిక”

లో ఈ గొప్ప మనస్కుల ఆక్రోశాన్ని ఈ విధంగా ప్రచురించింది: ప్రజాస్వామిక(అలా పిలవబడుతున్న) పాలనలోని జర్మనీ మరియు ఇతర దేశాలలోని మొత్తం సంస్కరణవాద పత్రికలలో ఇదే శీర్షికన లేదా ఇటువంటి శీర్షికన దీనిని ప్రచురిస్తారని ఊహించడానికి ఒక ఇజ్రాయిల్ లోని ప్రవక్త కానక్కరలేదు. ఈ "ప్రకటనను" (డిక్లరేషన్ ను) చర్చించడానికి ముందు కొన్ని వాస్తవ ప్రకటనలను చూడాలి, ఎందుకంటే అవి ఈ దౌర్భాగ్యమైన, దయనీయమైన అతుకులను గురించిన సరైన అంచనాలను తెలియజేస్తాయి. అవి ఈ ప్రశ్నలకు జవాబిస్తాయి. రాజకీయ బీభత్సానికి, రెండవ అంతర్జాతీయ సంస్థకు చెందిన ఈ పార్టీలు ప్రాధమికంగా వ్యతిరేకమా? ట్రాట్స్కీ మరియు అతని మిత్రుల దేశబహిష్కరణ పైనా, సోవియట్ యూనియన్ లోని బీభత్సం అని ఆరోపిస్తున్నదాని పైనా వెల్లడిస్తున్న తీవ్రమైన(నిప్పులు చెరుగుతున్న) ఆగ్రహం, నిజమైన (విశ్వాసమా) కట్టుబాటా లేదా మురికి రాజకీయ వ్యాపార ప్రచారమా?

*

సోషలిస్టు కార్మికుల అంతర్జాతీయ సంస్థను సరిగ్గానే, ఎటువంటి ఊగిసలాట లేకుండానే రెండవ అంతర్జాతీయ సంస్థ అని పిలుస్తున్నారు. ప్రపంచయుద్ధం సమయంలో విడిగా చీలిపోయిన రెండవ అంతర్జాతీయ సంస్థ పార్టీలు తిరిగి ఏకమౌతున్నాయి, హాంబర్గ్ లో జరిగిన ప్రపంచ కాంగ్రెస్ లో రెండున్నర అంతర్జాతీయతతో ఏకమవడం ద్వారా వారందుకున్న రక్తమార్పిడి – ధృఢమైన సంస్థాగత నిర్మాణం మరియు పేరే కాకుండా – కేంద్ర నిర్మాణ స్వరూపంలో కూడా కనీస మార్పును తేలేదు. సోషలిస్టు కార్మికుల అంతర్జాతీయ సంస్థ, రూపంతో పాటు ఆత్మలో కూడా రెండవ అంతర్జాతీయ సంస్థ యొక్క బిడ్డ. ఇది "కమ్యూనిస్టు ప్రణాళిక" స్ఫూర్తితో కార్మికవర్గమంతా విప్లవానికి విజయం సాధించడానికి, విప్లవం కోసం పోరాడాలని, రెండవ అంతర్జాతీయ సంస్థ ఐక్యతకోరిన సమయంలో కాదు కదా, వాస్తవానికి చొరబడుతున్న సంస్కరణ వాదానికి వ్యతిరేకంగా విప్లవకర మార్క్సిజం అనుయాయులందరూ గొప్ప అభిరుచితో తమకు తాముగా పోరాటంలోకి దుమికిన సమయము తరువాతి కాలంలో పుట్టిన బిడ్డ కూడా కాదు. రెండవ అంతర్జాతీయ సంస్థ క్షీణిస్తున్న, ద్రోహానికి పాల్పడుతున్న దశలో పుట్టిన బిడ్డ సోషలిస్టు కార్మికుల అంతర్జాతీయ సంస్థ. అణకువతో, సౌమ్యంగా, అవకాశవాదంతో (బూర్జువాలతో) పెట్టుబడిదారులతో సంస్కరణవాద సోషలిస్టు పార్టీలూ, కార్మిక సంఘాలూ బేరసారాలాడుతున్న కాలంలో పుట్టిన బిడ్డ ఇది; కార్మికవర్గ విప్లవమనే భయంకర భూతం సృష్టించిన భీతావహ పరిస్థితులలో పుట్టిన బిడ్డ ఇది.

దోపిడికి గురౌతున్న వర్గాల విప్లవకర పోరాటాల పట్ల, అణచివేతకు గురైన దేశాలు, ప్రజలు దోపిడీ మరియూ బానిసత్వం యొక్క కాడిని తోసివెయ్యడానికి చేస్తున్న పోరాటాల పట్ల ఈ పార్టీల వైఖరి, దీనిని తిరస్కరించలేని విధంగా ధృవీకరించింది. సోవియట్ క్రమాన్ని సృష్టించడం ద్వారా తమని తాము విముక్తం చేసుకోవాలనుకుంటున్న కార్మికులను, ఫిన్లాండులో, బాల్టిక్ అంచున ఉన్న దేశాలలో, ఉక్రెయిన్లో జర్మను దళాల రైఫిళ్ళు, మరతుపాకులు, బానిసత్వం యొక్క పాత కాడి క్రిందకు నెట్టడాన్ని, అసమాన్యమైన బీభత్స పాలన, పాలకవర్గాల దోపిడీ శక్తికి పునరుజ్జీవనం కల్పించడాన్ని ఈ పార్టీలు అనుమతించాయి. చేతులుముడుచుకుని ఒక వైపున నిలబడ్డారు, నిజానికి ఆత్మసంతృప్తితో వారిని అనుసరించారు. ప్రతీఘాత విప్లవం యొక్క చెకోస్లవేకియా కిరాయి సైనికులుగా, అన్ని రకాల బూర్జువాలూ, బూర్జువా ప్రజాస్వామ్యవాదులూ మరియు పునరుద్ధరించిన సోవియట్ వ్యతిరేక సోషలిస్టులూ సమీకరించి మద్ధతిచ్చిన, ఇంగ్లీషు, ఫ్రెంచి, అమెరికన్ మరియు జపాన్ దళాలు, జారిస్టు జనరళ్ళతో పరస్పర సహకారంతో యువ సోవియట్ దేశాన్ని వ్యర్థం చేసి, అంతర్యుద్ధ భయాన్ని పెంచి, విప్లవకర కార్మికులనూ రైతాంగాన్నీ భయంకరమైన చర్యల ద్వారా అణచివేతకు బలవంతపెట్టారు. పెట్టుబడిదారీ విధానాన్ని కూలదోసి సోషలిజాన్ని స్థాపించడానికి మధ్య యూరపు అగ్రగామి కార్మికులు చేపట్టిన సాహసవంతమైన పురోగమనాన్ని అడ్డుకోవడంలో రెండవ అంతర్జాతీయ సంస్థ తీసుకున్న వైఖరికి పారిన రక్తం, రేగిన దుమ్ము సాక్ష్యంగా నిలుస్తాయి. హంగరీలోని సోవియట్ రిపబ్లిక్కును ఊపిరాడకుండా చేసిన దానిని వెన్నంటి వచ్చిన తెల్లజాతి బీభత్సం, జర్మన్ కార్మికుల విప్లవ కర తిరుగుబాట్లను అల్లర్ల ద్వారా రక్తసిక్త అణచివేత మొదలైనవి ఈ దేశాలలోని సోషల్ డెమోక్రసీల చరిత్రలోని మాసిపోని అవమానకరమైన పుటలు.

"ప్రజాస్వామ్య హక్కులు మరియు స్వేచ్ఛల లేమి", "ఉత్తమ సోషలిస్టులను జైళ్ళలో నిర్బంధం, దేశబహిష్కరణ", "సోవియట్ యూనియన్ లోని మాటలలో చెప్పలేని బోల్షెవిక్కు భీభత్సాన్ని" ఖండించడంలో మిత వాద, అతివాద జర్మను సోషల్ డెమోక్రతిక్ నాయకులకు ప్రపంచ న్యాయమూర్తులుగా తమ పాత్ర పట్ల చాలా సంతోషంగా ఉంది. అలా చేయడం ద్వారా తమని తాము నిందించుకుంటున్నారు, ఎలా అనేది మాత్రం వారికి తెలియదు? బోల్షెవిక్కులను వారు నిందిస్తున్న బీభత్స చర్యలలో ఒక్కటి కూడా వారు తాముగా చేయని నేరపూరితచర్య లేదు. వారు బోల్షెవిక్కులను వ్యతిరేకిస్తున్నది సోషలిజాన్ని సాధించుకోవడానికి మార్గాన్ని తెరవడానికి యజమానుల వర్గ పాలనను వారు ధ్వంసం చేసినందుకు కాక దాని దోపిడీ మరియు అణచివేత శక్తిని జర్మనీ లోని బూర్జువాలకి తిరిగి ఇవ్వడానికి, నిర్వహించడానికి. ఎబెర్ట్-స్చెయిడ్మెన్ యొక్క బీభత్సం స్పార్టశిష్టులకు, కమ్యూనిస్టులకు, రష్యా లోని కార్మికవర్గం యొక్క అద్భుతమైన ఉదాహరణను అనుసరిస్తూ, పెట్టుబడిదారీ విధానాన్ని పడగొట్టడానికి, కార్మికవర్గాన్ని

ముందుకు నడపడానికి, తమ జీవితాలను అంకితం చేసిన పోరాడుతున్న విప్లవకర కార్మికులకు వ్యతిరేకంగా ప్రత్యేకంగా ఎక్కుపెట్టబడింది. అసహాయుని కన్నీళ్లు, శాంతి ప్రవచనాలు ఇవ్వడం తప్ప హాసే-డిట్మన్ క్రిస్పిఎన్ ఈ బీభత్సం సృష్టిస్తున్న వినాశానికి కనీస ప్రతిఘటన కూడా ఇవ్వలేదు.

ఆ కాలపు సోషల్ డెమోక్రటిక్ (సామాజిక ప్రజాస్వామ్య) అవమానానికి పర్యాయ పదంగా ఉన్న ఒక పేరే "నోస్కే" . అతను తన రచన (పుస్తకం) "వాన్ కిఎల్ బిస్ కాప్స్" (కిఎల్ నుండి కాప్స్ వరకు) లో బెర్లిన్ యొక్క విప్లవకర కార్మికవర్గానికి వ్యతిరేకంగా తనను సైనిక ప్రధాన అధికారిగా నియమించడాన్ని, ఈ దిగువ ప్రకటనలో ఉన్నవిధంగా నమోదు చేశాడు: "నేను శ్రద్ధవహించే అన్నింటికీ! నేను వేట కుక్కగా మారాలి. నేను బాధ్యతనుండి తప్పుకోను." తన పార్టీకి మరియు పెట్టుబడిదారులకు అతని ప్రకటనలో హామీ ఇచ్చిన తన మాటను "నోస్కే" నిలబెట్టుకున్నాడనే వాస్తవానికి సాక్ష్యంగా, బెర్లిన్, మధ్య జర్మనీ, బ్రెమెన్ మరియు దాని పరిసరాలలోనూ, రూహర్ ప్రాంతంలోనూ మరియు మ్యూనిచ్ లోనూ హత్యకు గురైన, చంపబడిన, యుద్ధంలో ప్రాణాలు కోల్పోయినవారి గుట్టలుగా పడిఉన్న శవాలూ; అనేక వేలమంది ఖైదీలూ, హింస బాధితులూ, నిలిచారు. అతను జర్మను కార్మికులకు కావైగ్నాక్, గల్లిఫేట్ అయ్యాడు. అయినప్పటకీ యజమానుల వర్గానికి చెందినవారు మరియు అతని లాగా రాజకీయ విశ్వాసం, సోషలిస్టు ఆదర్శం లేనందున, మోసగించడానికి, పెట్టుబడిదారీ ప్రభుత్వం యొక్క బలత్కారాన్నుండీ, బానిసత్వాన్నుండి తమ విముక్తికోసం అతను పోరాడుతాడనే ఆశతో అతనిని పైకి తీసుకువచ్చిన కార్మికవర్గం లేనందున, నోస్కేతో పోల్చినప్పుడు కావైగ్నాక్, గల్లిఫేట్ లు చాలా చిన్న నేరస్తులు. జర్మను ప్రముఖ సంస్కరణవాదుల కపటత్వంతో పాటు వారి ఉద్దేశాన్ని, ఈ కపటత్వానికి ప్రాతిపదికగా ఉన్న ఒక ఘటనైన 'ట్రాట్స్కీ ని అభిప్రాయ స్వేచ్ఛకోసం పోరాడిన ఒక మృతవీరునిగా చూడమనీ, బోల్షెవిస్టు బీభత్సాన్ని శపించమని ప్రపంచ కార్మికులకు వారు పిలుపునిచ్చిన' ఘటన వెల్లడిస్తుంది. తనకు తానుగా "వేట కుక్క" బాధ్యతలను స్వీకరించిన నోస్కేను రాబోయే పార్లమెంటు ఎన్నికలలో తమ అభ్యర్థిగా నిలపాలనే అంశాన్ని సోషల్ డెమోక్రటిక్ పార్టీలో తీవ్రంగా పరిశీలించారు. పాత, కొత్త రెండవ అంతర్జాతీయ సంస్థలు మొత్తం దీనిని గురించి మౌనంగా ఉన్నాయి; ఈ అంతర్జాతీయ కుంభకోణం మొత్తాన్ని జర్మను సంస్కరణవాదం యొక్క చిన్న దేశీయ వ్యవహారంగా భావిస్తున్నట్లుంది!

ఆ విధంగా సోవియట్ యూనియన్ లోని కొత్త స్వతంత్ర పాలనకు వ్యతిరేకంగా సోషలిస్టు కార్మికుల అంతర్జాతీయ సంస్థ చెవులను బద్దలు కొడుతూ కోలాహలంగా చేస్తున్న బీభత్సానికి అది ప్రాథమిక తిరస్కరణ కాదు. కార్మికవర్గ నియంతృత్వం అని పిలుస్తున్న ఎర్ర అక్టోబరు సృష్టి పట్ల, దోపిడీకి గురౌతున్న వర్గాలు, ప్రజలు జరిపే విప్లవ పోరాటాల అన్నిటి పట్ల ప్రతీఘాత విప్లవ శక్తుల వైఖరికి అసలు కారణం వారి మూర్ఖ వైఖరే. పెట్టుబడిదారీ

స్థిరీకరణ మరియు హేతుబద్ధీకరణ పరిణామాలతో విస్తరిస్తున్న దుఃఖం, బానిసత్వాలతో ముఖాముఖిగా తలపడుతూ దశాబ్దం పాటు సోవియట్ వ్యవస్థ మనుగడలో ఉన్న సోషలిస్టు నిర్మాణ పురోగమనం, కార్మిక వర్గానికి, శ్రమజీవులకు... విప్లవ మార్గాన్ని సూచిస్తున్నదనే విషయం తగినంత స్పష్టంగానే ఉంది.

ఆర్థిక మరియు రాజకీయ ప్రజాస్వామ్యం యొక్క విముక్తి ప్రభావాలను గురించిన సంస్కరణవాద సూచనలను, ఒకదాని వెనుక మరొక వాస్తవం,ముక్కలు ముక్కలుగా చించివేస్తున్నాయి. శ్రమతో కూడిన ఫలవంతమైన సోవియట్ యూనియన్ యొక్క ఉనికి, దోపిడీకి గురౌతున్న వర్గాలకు నిస్సందేహంగా రష్యా విప్లవం స్పష్టమైన గుణపాఠాలను అందిస్తున్నది. పెట్టుబడిదారీ ప్రపంచ వ్యవస్థ ఎంతగా క్షీణించి, విచ్ఛిన్నమయ్యిందో, ఉత్పత్తిదారులైన ప్రజల స్వేచ్ఛనూ, సంస్కృతినీ సురక్షితం చెయ్యడంలో ఎంత అసమర్థమైనదో ప్రతి చోటా ఎగసిపడుతున్న విప్లవోద్యమాలు, తిరుగుబాట్లు మనకు గుర్తు చేస్తున్నాయి. ఈ సందర్భంలో, రక్తమోడ్చుతున్న ఫాసిజం మరియు తెల్లజాతి దురహంకార బీభత్సం ఉన్న మనకాలంలో రెండవ అంతర్జాతీయ వాదులు తమ పార్టీల గత చరిత్రను మరిచిపోయి, ఒకే ఒక (కార్మికవర్గ) దేశం సోవియట్ యూనియన్ లోని రాజకీయ హింసనూ, రాజకీయ ఖైదీలనూ చూడగలుగుతున్నారనే విషయాన్ని అంతర్జాతీయ కార్మికులు అర్థంచేసుకుని, సోవియట్ యూనియన్ ను అభినందించాలి. ఈ విషయంలో అంతర్జాతీయ కార్మికవర్గ మనస్సాక్షిని సహాయక చర్యగా మార్చడానికి వారు ప్రయత్నిస్తున్నారు.

విట్సన్ కాలం 1923లో, సోషలిస్టు (వర్కర్ల) కార్మికుల అంతర్జాతీయ సంస్థలో రెండవ అంతర్జాతీయ సంస్థ కొత్త స్థాయికి ఎదిగిన సమయంలో – కార్మికుల అత్యున్నత కార్యకలాపాలను గురించి గొంతెత్తి పాడారు – చరిత్ర అప్పటికే తెల్ల జాతి దురహంకార బీభత్సం యొక్క రక్తశిక్త ఫాసిజపు పాలన యుగంలోకి నిస్సందేహంగా వెళ్ళింది. గత మాసాలలో ముసోలినీ యొక్క ఫాసిజం, అధికారాన్ని చేజిక్కించుకోవడానికి అతను జరిపిన బీభత్స కాండను మరుగుపరుస్తూ, ప్రభుత్వం యొక్క సూత్రంగా, అధికారంగా చట్టబద్ధత పొంది ఇటలీ అంతటా ఉల్లాసంగా పరుగులు పెడుతున్నది. అపఖ్యాతి పొందిన నీగ్రోల ఊచకోతలూ, సమ్మెజేస్తున్న కార్మికులకు వ్యతిరేకంగా పింకెర్టాన్ అమలుజరిపిన హంతక పద్ధతులు ఎంత ఘోరమైనవో అమెరికా సంయుక్త రాష్ట్రాలలో కు-క్లక్స్-ఖాన్ సంస్థలు, పేరుగాంచిన కమ్యూనిస్టు మరియు కార్మిక నాయకులకు వ్యతిరేకంగా జరిపిన క్రూరమైన దుశ్చర్యలు కూడా అంతే ఘోరమైనవి. కొంతకాలం తరువాత బల్గేరియాలో తెల్ల జాతి దురహంకార బీభత్సం ద్వారా తమ పోరాటంలో ఓటమి పాలైన కార్మికులనూ, కర్షకులనూ గురిచేశారు. దారుణాలతో నిండిన, నరకం యొక్క అన్ని భయానక, వేదనలకూ, దోపిడీదారుల పాలక బృందం యొక్క బీభత్స కాండకు, ఆమోదం తెలిపి

చట్టాలకు మరియు నిబంధనలకు చట్టబద్ధత కల్పించడానికి ఆమోదం తెలిపిన సోషల్ డెమోక్రసీ యొక్క చురుకైన, నిష్క్రియాత్మక సహకారంతో ఇదంతా జరిగింది.

జంకాఫ్ మంత్రివర్గం లోని సోషల్ డెమోక్రటిక్ మంత్రి కజుసాఫ్ 1923, ఆగస్టులో "దేశ (ప్రభుత్వ) రక్షణ" కొరకు మొదటి ముసాయిదా చట్టాన్ని అంటే ఒక కమ్యూనిస్టు వ్యతిరేక చట్టాన్ని రూపొందించాడు. ముసాయిదా చట్టం మరణశిక్ష విధించడానికి చాలా సులభంగా ఆస్కారాన్నిచ్చింది, ఇది చాలా క్రూరంగా ఉన్నదనే కారణంగా దీనిని ఆమోదించలేదు. చట్టం యొక్క తుది ముసాయిదా సోషల్ డెమోక్రటిక్ మంత్రి సంతకంతో ఉంది, చాంబర్ ఆఫ్ డిప్యూటీలలో సోషల్ డెమోక్రటిక్ వర్గ మద్ధతును పొందింది. 1923, ఆగస్టు లో చట్టం నుండి కమ్యూనిస్టులను మినహాయించడానికి మద్ధతుగా సోషల్ డెమోక్రటిక్ పార్టీ నాయకుడు –సకజోఫ్ – పార్టీ పత్రికలో 1923, ఆగస్టు లో వ్రాశాడు.

రక్తాన్ని పీల్చుకునే పాలకవర్గాల దోపిడీ మరియు చాలా ప్రమాదకరమైన ప్రభుత్వ అణచివేత విధానాలు, అదే సంవత్సరం సెప్టెంబరు నెలలో కార్మికుల, రైతులు తిరుగుబాటుకు దారి తీసినప్పుడు, పోరాడుతున్న ప్రజలను భయంకరంగా, హింసాత్మకంగా అణచివేయడంలో సోషల్ డెమోక్రాట్లు ఆశ్చర్యకరంగా పాల్గొన్నారు. ఫైలిప్పోపెల్ లో ఈ ప్రయోజనం కోసం వారు ఒక ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేశారు; అనుమానాస్పద కార్మికులను, రైతులను, కమ్యూనిస్టులను ఖండించి/ విమర్శించి , తెల్ల జాతి దురహంకార బీభత్సాన్ని అమలు జరిపే వారికి సమాచారమందించే ఈ "పౌర కమిటీలకు" చెందినవారు ప్రముఖ సోషల్ డెమోక్రాట్లు. ఫ్రేఇడ్మాన్ మరి ఇతర విప్లవకారులకు యుద్ధ న్యాయస్థానం మరణ శిక్ష విధించి, తీర్పును అమలు జరిపడంపట్ల సోషల్ డెమోక్రటిక్ పార్టీ పత్రిక సంతృప్తిని వ్యక్తం చేసింది. తెల్లజాతి దురహంకార బీభత్స మంటలను పదే పదే ఎగదోసిన, మార్షల్ లా ప్రకటించడాన్ని 1925 ఏప్రియల్ లో బల్గేరియన్ సోషల్ డెమోక్రాట్లు పార్లమెంటులో సమర్ధించారు. సోషల్ డెమోక్రాట్ల పత్రికలు హత్యలనూ, దహనకాండనూ తమ మౌనంతో కప్పిపెట్టాయి. అవమానకరమైన సోషల్ డెమొక్రాట్ల ద్రోహచరిత్ర పుస్తకమే బల్గేరియాలో కూడా బీభత్సమూ మరియూ ఫాసిజాల చరిత్ర. రుమేనియా, యోగోస్లావియా మరి ఇతర బాల్కన్ దేశాలలోని దోపిడీకు గురౌతున్న వర్గాలనూ ప్రజలనూ ఫాసిజం, తనిఖీ లేని న్యాయవ్యవస్థ యొక్క బీభత్సం ఖచ్చితంగా పూర్తిగా అణచివేసి ఉంచుతుంది.

జర్మనీలో నిరంకుశాధికారాలద్వారా సోషల్ డెమోక్రటిక్ ప్రభుత్వాధ్యక్షుడు, ఎబెర్ట్, జర్మన్ వీమర్ రాజ్యాంగం యొక్క ప్రజాస్వామిక హామీలని పిలవబడే వాటన్నిటినీ నాశనం చేశాడు, చట్టపరమైన పార్లమెంటుకు వ్యతిరేకంగా సాక్సోనీ లోకి సామ్రాజ్య సైన్యాన్ని అనుమతించాడు, అది

నిరాయుధులైన, ప్రతిఘటన చేయని కార్మికులతో కనికరం లేకుండా వ్యవహరించే నోస్కే సాంప్రదాయాన్ని పునరుజ్జీవింప చేసింది. జాతీయవాద సంస్థలను హత్యలు చెయ్యడానికి, కార్మికుల హత్యలు చేయడానికి న్యాయస్థానం ఆదేశించింది, భయంకరమైన హింసకు ముందు చట్టపరమైన కారణాలను చూపి కార్మికుల సమావేశాలు, ప్రదర్శనలపై దాడులు జరిగేవి, అవి కొనసాగేవి, ఇప్పటికీ కొనసాగుతున్నాయి. హోర్తీ రెజిమెంట్ ఊపిరాడకుండా చేసి కమ్యూనిస్టులనూ, వర్గ చైతన్యం గల కార్మికులనూ చంపేది.కోర్టు తీర్పులు, జైళ్ళు మరియు భయానక ఫాసిస్టు బీభత్సం పోలెండు లోని రాజకీయ జీవితాన్ని నిర్వచించి, నియంత్రించేవి.

మొరాకో, సిరియాలలోని స్థానిక ప్రజలను ఫ్రెంచి సామ్రాజ్యవాదం అణగదొక్కింది, ఆగ్నేయ ఆసియాలోని తిరుగుబాటు చేస్తున్న కార్మికులు, రైతులపై డచ్ వలస పాలకులు తమ కోపాన్ని తీర్చుకున్నారు. దూర ప్రాచ్యం, బలవంతంగా సైనికుల, భూస్వామ్య ప్రభువుల, చైనా యొక్క పెట్టుబడిదారుల, సహజసిద్ధమైన జారిస్టు వైట్ గార్డుల సహకారంతో ప్రతి దేశం యొక్క ఔత్సాహిక వ్యవసాయక మరియు శ్రామిక ప్రజలను, హత్యల మరియు కాల్పుల యొక్క ఆధునిక పద్ధతుల ఆధిపత్యాన్ని బలవంతంగా ఒప్పించే ఒక “సాంస్కృతిక కర్తవ్యాన్ని” సాధించడానికి జపాన్ తో సహా సామ్రాజ్యవాద దేశాలన్నీ ఐక్యమయ్యాయి.

లక్షలాది మంది అమరవీరులైన, హింసకు గురైన వారి రోదనలకు రెండవ అంతర్జాతీయ సంస్థ నాయకులు ఎలా ప్రతిస్పందించారు? కార్మికవర్గ ప్రపంచ విప్లవకాలంలో వారి ప్రవర్తన, బూర్జువా పాలకవర్గ విలక్షణ రూపాలుగా ప్రతి రోజూ తీవ్రమౌతున్న తెల్లజాతి దురహంకార బీభత్సం మరియు ఫాసిజంలను విశ్లేషించి వర్గీకరించే మార్క్సిస్టు దృక్పధానికి అనుగుణంగా లేదనే కఠినమైన వాస్తవాన్ని కప్పి పెట్టడానికి, మార్క్సిస్టు పదజాల ధ్వనులతో అలంకరించిన అల్పమైన మానవతా ప్రకటనలతోనిండి ఉంది. వివిధ జాతీయతలకు చెందిన వారిని హిల్ఫెర్డింగ్ చేసి, ఫాసిజం మరియు తెల్ల జాతి దురహంకార బీభత్సానికి బాధ్యతవహించవలసిన పెట్టుబడిదారీ దేశాలలోని (బూర్జువా) ప్రజాస్వామ్యం వైపు మొగ్గు చూపిన బూర్జువాలకూ, అదేవిధంగా మలచిన వారి ప్రభుత్వాలకూ విమోచన కలిగించడమే తమ వ్యాపారంగా మలచుకున్న వారు ఓహ్! ఎంతటి శ్రామిక అనుకూలురు. దుర్బలురైన, బానిసలైన ప్రజలను ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఉద్యమాలలోకి, పోరాటాలలోకి నెట్టి తద్వారా బీభత్స పాలనను రెచ్చగొట్టారని కమ్యూనిస్టులను నిందించే మోసపూరితమైన వారి సంస్కరణ వాదనలు అందరికీ తెలిసినవే. మండుటెండలో తమకాళ్ళపై తాము నిలబడటానికి కష్టపడటం యజమానుల దోపిడీకి గురైనవారిని నేరస్తులను చెయ్యదు. వారిని మనుషులుగా జీవించేటంత పరిణతి చెందినవారుగా ప్రజాస్వామ్యం భావించే వరకు వారు

ఒంగిన నడుములతో(వెన్నెముకలతో) వారు అస్పష్టతలో మగ్గుతూనే ఉంటారు.

కార్మికులకు వ్యతిరేకంగా పెట్టుబడిదారీ దేశాలలో ఫాసిస్టులూ, న్యాయస్థానాలు చేస్తున్న నేరాల సంఖ్య పెరుగుతూనే ఉంది. ముసోలినీ, జంకోఫ్లు, పిల్సుడిస్కీ, ఎబెర్టు, హిండెన్ బర్గు వంటివారు నడుపుతున్న బీభత్స కాండకు వ్యతిరేకంగా రెండవ అంతర్జాతీయ సంస్థ ప్రముఖులెవ్వరూ నిలబడలేదు. ఈ బీభత్స వ్యవస్థలతో పోరాడమని ప్రపంచకార్మికులకు పిలుపివ్వడం తమకర్తవ్యమనే ఆలోచనలకు వారెంతో దూరం. న్యాయపరమైన ద్రోహం, ఫాసిజం ఆధారంగా నడుస్తున్న అదే ప్రభుత్వంలో వారి కామ్రేడ్స్ గద్దెనెక్కి కూర్చున్నారు, వారి పోషకులూ సోదర సహచరులూ దాదాపు ప్రతి చోటా ఉండగా, ఇంకా ఇక్కడా అక్కడా గద్దెపై కొనసాగుతూనే ఉండగా, ఆరోపణలను ముందుకు తెచ్చి, ఆచరించి ఈ పెద్దమనుషులు ఎలా పోరాడగలరు! కొన్నేళ్ళుగా ఫాసిజం మరియు తెల్లజాతి దురహంకార ఫాసిజం యొక్క బాధితులనుభవిస్తున్న భయంకరమైన విధినుండి వారిని తప్పించాలని ఎవ్వరూ కూడా అలోచించనైనా లేదు. ఇది మరింత అధ్వాన్నంగా ఉంది, సిగ్గుచేటైన విషయం! సోదర సంఘీభావంతో బాధితులకు సహాయం అందిస్తున్న తటస్థ అంతర్జాతీయ (రెడ్ ఎయిడ్) ఎర్ర సహాయ బృందాన్ని, కమ్యూనిస్టు పార్టీ సంస్థగా ముద్ర వేశారు, రెండవ అంతర్జాతీయ సంస్థ యొక్క పత్రికల ద్వారా కార్మికులముందు వారి పరువు తీస్తున్నారు, దుర్భాషలాడుతున్నారు, అధికారులను అవిశ్రాంతంగా ఖండిస్తున్నారు. మెక్డొనాల్డ్స్, వండర్వేల్డేస్ మరియు వేల్స్ ల నరాలు వీటికి మరీ సున్నితం అనిపించి బీభత్సం మరియు ఫాసిజం బాధితులు వీరికి “విప్లవ దుర్గంధంగా” అనిపిస్తున్నారు.

*

దానిని స్థాపించిన నాలుగు సంవత్సరాల తరువాత మాత్రమే “సోషలిస్టు వర్కర్స్ ఇంటర్నేషనల్”కూ (అంతర్జాతీయ సోషలిస్టు కార్మిక సంస్థ) రాజకీయంగా హింసకు గురౌతున్న, ఖైదు చేయబడిన వారి విషయం దాని దయగల హృదయానికీ కనపడింది. 1927, సెప్టెంబరులో దాని కార్యనిర్వాహకవర్గం బ్రస్సెల్స్ లో జరిగిన మహాసభలో “రాజకీయ హింసలపైనా, రాజకీయ ఖైదీల పరిస్థితులపైనా విచారణ కోసం కమిషన్”ను నియమించింది. కార్మికులలో పెరుగుతున్న విప్లవచైతన్యం, అంతర్జాతీయ రెడ్ ఎయిడ్ సంస్థ పట్లా వారిలో పెరుగుతున్న సానుభూతీ, ఈ కమీషన్ ఏర్పాటుకు దారితీసింది. ఇది, ఏదైనా తీపి పదార్థాన్ని కలిపిన పరిశుద్ధమైన నీటిని (సూచించు) ఇవ్వు “తద్వారా ఏదో జరుగుతుంది” అనే పాత వైద్య విజ్ఞానం యొక్క ప్రాథమిక సూత్రం లాంటిది. అంతే కాకుండా, అటువంటి కమిషన్ అసహ్యకరమైన అన్ని విప్లవకర పరిణామాలనుండి శుభ్రం చేసి,

మంచి మధ్యతరగతి నైతిక సువాసనలతో చక్కగా పరిమళింపజేస్తుంది. "మట్టోట్టి ఫండును ప్రోత్సహించే" ("promoting the Matteotti Fund") పనిని కూడా అప్పగించడం ద్వారా ఇది జరిగింది, తద్వారా ఒక సమయంలో జరిగిన ఫాసిస్టు నేరంగా, దాని చర్యను నివేదించడం(ప్రదర్శించడం) జరిగింది. ఈ భయంకరమైన నేరం ఇంతకు ముందు ఫాసిస్టు శక్తులు చేసిన ఇలాంటి వందలాది ఇతర నేరాలకంటే ఖచ్చితంగా భయంకరమైనదేమీ కాదు. ఏమైనప్పటికీ, గౌరవనీయమైన ప్రజాస్వామ్య భావాలు ఏవీ రేకెత్తించని కోపాన్ని ఇది కలిగించింది.

చివరిదే కాని తక్కువ చేయవలసినది కాదు కాని, "ప్రజాస్వామ్యం యొక్క ప్రాథమిక సిద్ధాంతాలను అన్నిటినీ అపహాస్యం చేస్తున్న చిన్న బోల్షివిక్కు పార్టీ సమూహం యొక్క నిరంకుశపాలనకు వ్యతిరేకంగా" విస్తృత ప్రజానీకాన్ని ప్రేరేపించడం ద్వారా కార్మిక వర్గ నియంతృత్వ దేశంపై ప్రపంచ సామ్రాజ్యవాద దేశాల ప్రణాలికాబద్ధమైన దాడిని సమర్ధించవలసిన వారి అవసరం మరియు నిశ్చయం ఈ కమిషన్ ఏర్పాటుకు దారితీసింది. కార్మికవర్గ నియంతృత్వాన్ని ఉన్మాదపూరితంగా ద్వేషిస్తున్న, ప్రజాస్వామ్యం ముసుగులో బూర్జువా నియంతృత్వం కోసం ఆరాటపడుతున్న, ఉదాహరణకు "సంపూర్ణ(బూర్జువా) ప్రజాస్వామిక రష్యా" ప్రభుత్వంలో మంత్రిపదవికి శాశ్వత ఆశావాది అయిన సోషల్ రివల్యూషనరీ 'స్టెయిన్ బెర్గ్'; సోవియట్ వ్యతిరేక, పరువునష్టం కలిగించే వస్తువులతో వ్యాపారం నిర్వహిస్తున్న మెన్షివిక్కు పర్యాటక వ్యాపారి 'అబ్రమోవిచ్'; మరియు ప్రత్యేకించి కౌట్స్కీ ఆశీర్వాదాలతో యుద్ధంలో విజయం సాధించడంపై ఆధారపడి తమ దేశ సార్వభౌమత్వాన్ని, జర్మను, ఇంగ్లీషు, ఫ్రెంచి సైనిక జనరళ్ళ పాదాల వద్ద పెట్టడానికి సిద్ధమైన జార్జియన్ మెన్షివిక్కు అధికారులు వంటి ప్రవాసులు, ఈ దిశలో విచారణకు కావలసిన సమాచారాన్ని అందించారు. వారిని త్వరలోనే కార్మికులూ, కర్షకులూ వేటాడి తగిలేశారు, కానీ చమురు టోకు వ్యాపారులూ, సామ్రాజ్యవాద ప్రభుత్వాలూ అందించిన, బంగారం మద్దతుతో కులీనుల, బ్యాంకర్ల (వడ్డీ వ్యాపర్రుల), పారిశ్రామికవేత్తల, వ్యాపారుల పాలనను తీసుకురావడానికి పిచ్చి సాహసంతోకూడిన తిరుగుబాటుకు1928లో విఫలయత్నం చేశారు. రెండవ అంతర్జాతీయ సంస్థ యొక్క చాలా అంతరంగికమైన, సున్నితమైన సారమైన బూర్జువాలకు దాస్యం చేసే దాని నిబద్ధత, వైఖరి, దానిని ఈ కర్తవ్యాన్ని నెరవేర్చడానికి నడిపింది. "ప్రజాస్వామ్యం లేని" దేశాలకు పరిమితమవడమే, అది నూతనంగా సృష్టించిన అంగం (కమిషన్) యొక్క పని.

కమిషన్ నియామకంపై వియన్నీయుల "వర్కర్స్ డైలీ లో" (కార్మిక దినపత్రిక) [(అర్బెఇటర్-జేఇటుంగ్) (Arbeiter-Zeitung)] 1927, డిసెంబరు 31న ప్రచురించిన ఈ తీర్మానం యొక్క ప్రచురిత ప్రతిలో నొక్కి వక్కాణించి ప్రచురించారు. అప్పటి నుండి కమిషన్ యొక్క కార్యకలాపాలతో వారి ఉద్దేశ్యాన్ని స్పష్టంగా ప్రదర్శించారు.

కమిషన్ పరిశోధించవలసిన కొన్ని ముఖ్యమైన కొత్త విషయాలను ఇటీవలి ఘటనలు ముందుకు తెచ్చాయి. మిలీషియా యొక్క బీభత్సానికి శిక్షలు లేకపోవడంపై 1927, జులై 15 తిరుగుబాటు ద్వారా వియన్నీయ కార్మికులు ప్రతిస్పందించారు. ప్రజాస్వామ్యానికి సంబంధించినంత వరకు, కార్మికులపై ప్రత్యేకించి విప్లవానికి మొగ్గుచూపుతున్న, కమ్యూనిస్టులని అనుమానించిన వారిపై కఠినాతికఠినమైన నేరాలు మోపడానికి, క్రూరమైన పెట్టుబడిదారులూ, బ్యాంకర్లతో కూడిన సీపెల్ ప్రభుత్వానికి, ఈ దేశంలోని సోషల్ డెమొక్రాట్ల శక్తి ఉడిగిన, బానిస స్థితి అనుమతించింది. పిల్సుడిస్కీ తిరుగుబాటు పరిణామంగా రక్తసిక్తమైన ఫాసిస్టు బీభత్స చర్యలు పోలెండులో సర్వసాధారణం అయ్యాయి. కమ్యూనిస్టులూ, వర్గ చైతన్యం గల కార్మికులూ చట్టవిరుద్ధులైన వారి మాదిరిగా వారి బాధితులయ్యారు, కార్మిక సంఘాలూ, కార్మికుల అసోషియేషన్లు ధ్వంసమయ్యాయి. లిథూనియా లోని వోల్డేమరా యొక్క బీభత్స పాలన తురోగ్గెర్ లో, రక్తపుమడుగులో ఊపిరాడని స్థితిలో ఉన్న, ఇప్పటికీ హింసకు గురౌతున్న కార్మికుల సంస్థలను అణచడానికి వాడుకున్న తిరుగుబాటును, తెగించి చేయడానికి పాప్యులిస్టులనూ, సోషల్ డెమొక్రాట్లనూ రెచ్చగొట్టింది.వీటన్నిటికీ తోడు జరుగుతున్న మరిన్ని ఇతర విషయాలతో కలిసి పెట్టుబడిదారీ దేశాలలోని వందలాది పెట్టుబడిదారుల కోటలలో భౌతికంగానూ, మానసికంగానూ హింసకు గురౌతున్న వారి హృదయవిదారక రోదనలు, వినపడుతున్నాయి.

అంతేకాకుండా, అధ్యయన మరియు కార్యాచరణ దాహంగల ఇద్దరు సంస్కరణవాద అధ్యక్షులు తమ సమీప పరిసరాలలో విలువైన సమాచారాన్ని కనుగొనగలరు. బెల్జియన్ రాజు క్రింద న్యాయ మంత్రిత్వశాఖమంత్రిగా సోషల్ డెమోక్రట్ వాండర్వెల్డే ఉన్న సమయంలో బూర్జువావర్గ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న, 1500 మంది ఫ్లెమిష్ స్వయంప్రతిపత్తి వాదులతోనూ రివల్యూషనరీ సోషలిస్టులతోనూ మరి ఇతర నేరస్తులతోనూ, జైళ్ళునిండి ఉన్న విషయాన్ని బెల్జియన్ సెనేటర్ బ్రొకరే మర్చిపోలేదు. వారిలో చాలామందిని కాల్చిచంపారు; మరెంతో మందిని వారి పౌరహక్కులను కోల్పోయే విధంగా, వారి ఆస్తులను లాక్కొని దీర్ఘకాలం పాటు లేదా జీవితాంతం జైలుశిక్షలు విధించారు. అనేక ఫ్లెమిష్ స్థానిక, ప్రాంతీయ కౌన్సిళ్ళు క్షమాబిక్ష కోసం విజ్ఞప్తులు చేస్తూ అత్యవసర తీర్మానాలు చేసినప్పటికీ, అదే విధంగా బెల్జియం సోషల్ డెమోక్రటిక్ వర్కర్స్ పార్టీ యొక్క ఫ్లాండర్స్ ఫెడరేషన్ తీర్మానాలు ఉన్నప్పటికీ వందలాది మంది ఇలా శిక్షకు గురైనవారు ఇప్పటికీ జైలుగోడల మధ్య మగ్గుతూనే ఉన్నారు. సోవియట్ యూనియన్ లోని రాజకీయ ఖైదీలకు సంపూర్ణ క్షమాబిక్ష కొరకు డిమాండు చేస్తున్న ఉద్వేగభరితమైన చాంపియన్, సెనేటర్ బ్రొకరేకు వ్రాసిన బహిరంగ లేఖలో ఇప్పటికీ ఏకాంత నిర్బంధంలో మగ్గుతున్న ఆంట్వెర్ప్ కు చెందిన యువ సోషలిస్టు గార్డుల మాజీ కార్యదర్శి ఎక్స్టర్ ప్రేమ్, [గత సంవత్సరం డిసెంబరు 16న ద్రపెఔ రౌగేలో (Drapeau Rouge ) ప్రచురించిన] ఈ విషయాన్ని వెల్లడించాడు.

అతని నిర్భయుడైన వీరుడు, జర్మను పార్లమెంటు సభ్యుడు, క్రిస్పెన్ రాజకీయ హింసల గురించీ, రాజకీయ ఖైదీలను హింసించే పరిస్థితులను గురించీ తెలుసుకోవడానికి అదే విధంగా తనదేశంలోనే ఉండగలడు. కార్మిక హంతకులను స్వేచ్ఛగా వదిలివేసి, వందలాది ధైర్యవంతులైన, అంకితభావంతో ఉన్న విప్లవ యోధులను జైళ్ళలోనూ, కోటగోడల మధ్యా బంధించి వృధాచేస్తున్నది ప్రగతినిరోధక హిండెన్ బర్గ్ –ఎర్నాస్ట్ జ్ –అమ్నెస్టీ. హంతకుడని తప్పుగా శిక్షించబడిన ధీశాలి అయిన విప్లవకారుడు మాక్స్ హెూల్జ్ ని నిర్దోషిగా నిరూపించడానికి తగిన ఆధారాలు ఉన్నప్పటికీ అతని కేసును ఇప్పటికీ తిరిగి తెరవలేదు. ప్రదర్శనలలో పాల్గొంటున్న కార్మికులనూ, రీచ్ జెండాకు విధేయులైన మంచివారిని కూడా తప్పుడు హత్యా విచారణలతో, రంగులోడని తమ నలుపు-ఎరుపు-బంగారు రంగుల దుస్తులలో స్టీల్ హెల్మెట్ హీరోలు రక్తమోడేటట్లు హింసించడం, నిస్సందేహంగా స్పష్టమైన గుణపాఠాలే. అంతర్జాతీయ ఎర్ర సహాయ సంస్థకు (ఇంటర్నేషనల్ రెడ్ ఎయిడ్) హెయిన్రిచ్ వోగెలర్ దానంగా ఇచ్చిన పిల్లల సంరక్షణ కేంద్రం బర్కెన్ హాఫ్ ను, ప్రవేశ హాలును ప్రపంచం మరియు చరిత్ర గురించిన తన కమ్యూనిస్టు దృక్పధాన్ని ప్రతిబింబించే కుడ్య చిత్రాలతో నిజమైన ఆ చిత్రకారుడు అలంకరించినందున, అధికారులు మూసివేయడానికి ప్రయత్నిస్తున్నారు. రెండవ అంతర్జాతీయ సంస్థకు చెందిన Mr. క్రిస్పిఎన్, మరియు ఇతర జర్మను పెద్దలు ఈ ప్రయత్నాన్ని అడ్డుకోలేదు,కానీ కళాకారులూ, విద్యావేత్తల కోపంతో చేసిన ప్రదర్శనలే అడ్డుకున్నాయి; ఎప్పుడైనా ఈ తిరోగమన చర్యలను కొత్తగా ప్రారంభించే అవకాశం ఉంది. కవి జోహాన్నెస్ బెకర్ యొక్క విచారణ పెద్ద ప్రమాణంలో ఈ విషయాన్ని తెలుపుతున్నది. అది, (లిథూనియా) తమ స్వంత పార్టీ కామ్రేడ్లనే హత్య చేసినా, బలవంతంగా దేశం నుండి బహిష్కరించినా కూడా లిథూనియా అమలు జరుపుతున్న బీభత్సానికి వ్యతిరేకంగా అంతర్జాతీయ రెడ్ ఎయిడ్ సంస్థ తెలుపుతున్న నిరసనకు మద్దతు తెలపడానికి సోషల్ డెమోక్రసీ నాయకులు నిరాకరించారు. Mr. క్రిస్పెన్ రాజకీయ హింసపై అధ్యాయం కొరకు కమిషన్ యొక్క కార్మికుల కమిటీ లోని తన పార్టీ సహచరుడు, మిత్రుడూ అయిన, ప్రదర్శన చేస్తున్న కార్మికులు మరియు అంగవైకల్యురైన యుద్ధ వీరులపై కాల్పులు జరపడానికి పోలీసు బలగాలకు1918, డిసెంబరులో అనుమతించిన బెర్లిన్ యొక్క సోషల్ డెమోక్రాటిక్ పోలీసు ప్రధాన అధికారి ఒట్టో వేల్స్ నుండి చాలా వివరాలను పొందవచ్చు.

భావప్రకటనా స్వేచ్ఛ, రాజకీయప్రత్యర్థులపై దుర్మార్గమైన వేటలపై, వాటి లోని ప్రజాస్వామ్యానికి గొప్పగా ప్రశంసలు అందుకుంటున్న రెండుదేశాలలోని ఖైదీల దుర్భర పరిస్థితులపై వెలుగును ప్రదర్శించే సాక్ష్యాలను, సంస్కరణవాద కమిషన్ యొక్క కార్మికుల కమిటీ సభ్యులు అహంకారాన్ని ప్రదర్శిస్తూ దాచిపెట్టారు. వారి ఆశయం సుదూరలక్ష్యంపై ఎక్కుపెట్టబడి ఉంది. అంతులేని దారుణాలు మరియు బీభత్సం జరుగుతున్న

సమయాలలో “గుర్తింపు లేకుండా వికసించే ఊదా రంగు పువ్వులా” కమిషన్ మౌనంగా ఉనికిలో ఉన్న తరువాత తన పరిశోధన మరియు అధ్యయనాల ఫలితాలతో ప్రజల ముందుకు పెద్ద ప్రదర్శనతో వచ్చింది.

సోవియట్ రాజ్య ఆవిర్భావ పదవ వార్షికోత్సవాల సందర్భంగా కామ్రేడ్ కాలినిన్ కు వ్రాసిన బహిరంగ లేఖలో “సోవియట్ యూనియన్ జైళ్ళలోనూ, బహిష్కరణ ప్రదేశాలలోనూ బాధలనుభవిస్తున్న” చాలామంది సోషలిస్టులకు “ఇండియా రబ్బరు వంటి” క్షమాబిక్ష పెట్టమని అది డిమాండు చేసింది. ఈ అన్యాయమైన డిమాండు చెయ్యడానికి కనీస చట్టబద్ధతఉన్నట్లు కనిపించేటందుకు, ప్రశ్నార్ధకమైన/ అనుమానాస్పదమైన ఏకాభిప్రాయం గల (కామ్రేడ్స్) సహచరులందరూ, కేవలం “కమ్యునిస్టు పార్టీ గుత్తాధిపత్య” సాధనే కర్తవ్యంగా కనుపిస్తున్న రాజకీయ పోలీసుల నిరంకుశత్వం వలన దయనీయమైన బాధలు అనుభవిస్తున్నారని కమిషన్ చిత్రిస్తున్నది. ఈ అమాయకులు తమగదులలో మౌనంగా తమ మెన్షివిస్టు లేదా రివల్యూషనరీ సోషలిస్టు కార్యక్రమాన్ని ప్రార్ధనగా చేస్తున్నట్లుగా చిత్రిస్తున్నారు. సోవియట్ యూనియన్ ను కూలదోయాలనే లక్ష్యంతో మెన్షివిక్కులు, పాప్యులిస్టులు, రివల్యూషనరీ సోషలిస్టులు గొప్ప ఉద్రేకంతో, పట్టుదలతో కొనసాగిస్తున్న విషయాన్ని గురించి కమిషన్ సేకరించిన సమాచారంలో ఏమీ లేదు.

ఇంగ్లీషు సామ్రాజ్యవాదులు మరియు (జారిస్టు)రష్యన్ ఉత్తమ సైన్యాధిపతులు బీభత్స చర్యలకూ, గూఢచార చర్యలకూ పాల్పడి, స్వయంగా తమ నేరాన్ని అంగీకరించిన కిరాయి సైనికులపై నిర్దాక్షిణ్యంగా కార్మిక వర్గ నియంతృత్వపు కత్తిపడిన నేపద్యంలో గత వేసవిలో సంస్కరణవాద మరియు బూర్జువా కూడళ్ళలో ఉన్మాద పూరితమైన రోదనగా, హానికరం కాని, న్యాయబద్ధమైన డిమాండుగా కనపడుతున్న మార్గం ద్వారా పైకి వచ్చింది. సోవియట్ యూనియన్ యొక్క కేంద్ర కార్యనిర్వాహకవర్గ అధ్యక్షునికి వ్రాసిన లేఖ యొక్క సారాంశాన్ని, దాగిఉన్న ఉద్దేశాన్ని ఇది నిజంగా, వర్ణిస్తుంది. సంస్కరణవాద శత్రుత్వంతో రెడ్ అక్టోబరు సృష్టికి వ్యతిరేకంగా, కార్మికవర్గ ప్రజలను దానికి వ్యతిరేకంగా రెచ్చగొట్టడానికి, ప్రపంచంలోని మొదటి కార్మిక రాజ్యంలోని పరిస్థితులను తప్పుగా చూపారు/ నిందించారు. 1927, డిసెంబరు 5 నాటి “వోర్వార్ట్స్” పత్రిక సాయంకాల ప్రతిలో ఉద్దేశపూర్వకంగా దీనిని వక్రీకరించారు. ఈ అవమానకరమైన మోసం ప్రకారం, “హంగరీ లోని హోర్తీలో లాగే సోవియట్ యూనియన్ లో కూడా కార్మిక వర్గానికి “స్వేచ్ఛగా మాట్లాడే, ఎన్నుకునే హక్కు లేదు అని ప్రచారం చేస్తూ అదే అవమానకరమైన మోసానికి పాల్పడుతున్నారు”. “వోర్వార్ట్స్” కార్మికవర్గ విప్లవానికి వ్యతిరేకంగా, బూర్జువా ప్రజాస్వామ్యానికి అనుకూలంగా దాని ప్రచారంలో కొంచం అటూ ఇటూగా ఒక అబద్ధం చెప్పడాన్ని గురించి అది నిజంగా ఎప్పుడూ బాధపడలేదు. కమిషన్ యొక్క అధికార ప్రతినిధులైన బెల్జియన్ సెనెటర్ మరియు జర్మను పార్లమెంటు సభ్యుల మాదిరిగా దాని ప్రధాన సంపాదకుడు స్టాంప్ ఫర్ ఇప్పటికీ

రాజకీయంగా తెలివైన మోసగాడు. అతను అబద్ధాన్ని విస్తరించకుండా ఆగుతాడు, ఇది (ఏమైనప్పటికీ) మొత్తం లేఖ యొక్క వంచనను ఎత్తి చూపుతున్నది, దాని లోని విషయంపై అపనమ్మకాన్ని, అభ్యంతరాలను లేపుతున్నది.

వాస్తవానికి ఆలేఖకు జవాబు ఇవ్వడం జరగలేదు. వోర్వార్ట్స్ మరియు ఇతర పత్రికలూ – "సోషలిస్టుల కోసం సోవియట్ యూనియన్లో చెరసాలలు" – వంటి సంచలనాత్మక శీర్షికలతో ప్రచారం చేసినప్పటికీ, ప్రచురణ కర్తలు ఆశించినట్లు లక్షలాది కార్మికులలో అవి తుఫానులేమీ సృష్టించలేదు. రెండవ అంతర్జాతీయ సంస్థ ఇప్పుడు మాస్కో నుండి బహిష్కరణకు గురైన ట్రాట్స్కీ, రాకోవస్కీ, రాడెక్, మరియు ఇతర నాయకుల తరపున మరెన్నో అనాగరిక సంజ్ఞలతో విజ్ఞప్తి చేస్తున్నది. సాచ్చో మరియు వంజెట్టీల న్యాయస్థాన హత్యల వలన చెలరేగిన విధంగా, తన చర్యల ద్వారా సామూహిక దౌర్జన్య మంటలను ఎగదోయగలనని అది స్పష్టంగా నమ్ముతున్నది.

అందుబాటులో ఉన్న వాస్తవిక సమాచారం ఆధారంగా రాజకీయ హింసనూ, రాజకీయ ఖైదీల స్థితిగతులనూ దర్యాప్తు చేయడంలో కమిషన్ యొక్క తొందరపాటును సవాలు చెయ్యాలి. తెల్ల జాతి దురహంకార బీభత్సం మరియు ఫాసిజంల యుగంలోని మూడు సంవత్సరాలు 1925, 1926, మరియు 1927లలో పెట్టుబడిదారీ దేశాలన్నిటిలోనూ కలిసి అరెస్టయినవారు 3,03,624, గాయపడినవారు 92,810, చంపబడిన, హత్యకు గురైన వారు 86,591. హక్కుల నిరాకరణ, అమానవీయంగా చూడడం, అనాగరిక హింసలు, 12,603 మంది రాజకీయ ఖైదీలను 261 నిరాహార దీక్షలకు పురిగొల్పాయి, ఇవన్నీ కలిసి 1,02,007 రోజుల పాటు జరిగాయి. 9,165 సంస్థలు, 3,632 వార్తాపత్రికలూ మరి ఇతర సాహిత్యమూ నిషేదానికి గురయ్యాయి. 10,472 విచారణలలో 64, 758 శిక్షలు వేయగా వాటిలో 12,504 మరణ శిక్షలు.

చాలా విశ్వసనీయమైన మూలాలనుండి వచ్చిన, మరియు చాలా భయంకరమైన వాస్తవాలమాటున దాగిఉన్న ఈ సంఖ్యలు ఏ మానవ హృదయాన్నయినా వణికిస్తాయి. ప్రముఖ బూర్జువా వార్తాపత్రికలలో వచ్చిన విషయాల నుండి వాటిని సంకలనం చేశారు. రెండవ అంతర్జాతీయ సంస్థ మరియు దాని కమిషన్ వద్ద వారు (ఖైదీలు) ఇలా గర్జించారు: నీవు నిరూపించ గలిగినదంతా ఇక్కడే, ఇప్పుడే నిరూపించు! ఇక్కడ చాలా సాక్ష్యం ఉంది, ఫాసిజానికీ, తెల్ల జాతి దురహంకార బీభత్సానికీ వ్యతిరేకంగా ఇప్పుడే బయటకు వచ్చి పోరాడండి! గణాంకాలు బయట పెడుతున్న వాటిని వేటినీ కమిషన్ విననూ లేదు, చూడనూ లేదు. ట్రాట్స్కీ మరియు బహిష్కృతులైన అతని ప్రతిపక్ష మిత్రుల (విధి) భవిష్యత్తు కొరకే వారి కళ్ళూ, చెవులూ ఉన్నాయి. కామ్రేడ్ కాలినిన్ ను సంబోధిస్తూ వ్రాసిన నిరసనలేఖ ద్వారా సంస్కరణవాదులు లక్షలాది మందితో ఈ విధిని/ గతిని తిప్పికొట్టగలదానిగా

భావించి, నిరసన తుఫానును రెచ్చగొట్టాలని కోరుకున్నారు. బహుశా వారి పట్ల కరుణనుండి, విప్లవసమయంలోని వారి ఉచ్ఛస్థితి నుండి, వారి పతనం యొక్క విషాదం గురించిన లోతైన అవగాహన నుండి కావచ్చు? ఏ దారీ లేక! అల్పమైన యుక్తితో ఎక్కువ ఆశించి కావచ్చు, అర్థమైన వారి పేరు ప్రతిష్టలను, ముఖ్యంగా బలమైన వ్యక్తిత్వం గల వారి గత విజయాలను ఉపయోగించుకోవడానికి, చాలా దారుణమైన సమాచారాన్ని ఉపయోగించి, వీటన్నిటికన్నా పూర్తిగా తప్పుడుస్థితి నుండి, నిజానికి మోసపూరితమైన స్థానం నుండి కార్మికవర్గ నియంతృత్వ దేశానికి వ్యతిరేకంగా ప్రతీఘాత విప్లవ యుద్ధానికి రెండవ అంతర్జాతీయ సంస్థ నాయకత్వం వహిస్తున్న దానిని కప్పి పుచ్చడానికి చేస్తున్నట్లున్నది.

ప్రతీఘాత విప్లవకారులనుగురించి చెప్పినదంతా కట్టుకథ అని చెప్పి "నిబద్ధత కలిగిన, నిజాయితీపరులైన సోషలిస్టులను" జైళ్ళలో పెట్టారని, బహిష్కరించారని చెప్పడం ద్వారా జైలు శిక్ష మరియు బహిష్కరణకు కారణమైన ముఖ్యమైన కారణాలను పైనుండి తొలగించడానికై కమిషన్ యొక్క నిరసనను ఉపయోగించడానికి ట్రాట్స్కి, అతని మిత్రులకు విధించిన శిక్షనుండి లాభపడడానికి ప్రయత్నిస్తున్నది. కనురెప్పలు ఆర్పకుండా ఇటువంటి వాదనలు చేస్తున్న ఈ పెద్దమనుషులు, ఈ అంశానికి సంబంధించిన చాలా నిర్ణయాత్మక విషయాలను మరిచిపోయి ఉంటారని చెప్పడం చాలా మర్యాదపూర్వకమైన ఊహ. 1922 వేసవిలో సోషలిస్టు రివల్యూషనరీలపై జరిగిన పెద్ద విచారణల సందర్భంలో, టెర్రరిస్టు హత్యలు, సోషలిస్టు రివల్యూషనరీలకూ, పాప్యులిస్టులకూ, మెన్షివిక్కులకూ సైన్యంతో, జారిస్టు జనరళ్ళతో, సామ్రాజ్యవాద శక్తుల ఏజంట్లతో గల పొత్తును నిస్సందేహంగా నిర్ధారించిన టన్నులకొద్దీ పత్రాలను బహిరంగ విప్లవ న్యాయస్థానం తన ముందు కలిగి ఉంది. ప్రభుత్వ రాజకీయ పోలీసుల కల్పిత కథలేవీ ఈ పత్రాలలో లేవు, ఒకప్పుడు జారిజానికి వ్యతిరేకంగా నిబద్ధతతో, అత్యంత సాహసోపేతంగా పోరాడిన యోధులై ఉండి, ఇప్పుడు కార్మికవర్గ నియంతృత్వానికి వ్యతిరేకంగా సరిదిద్దలేని విధంగా కుట్రలుపన్ని దాడులకు దిగిన నిందితులైన పురుషుల, మహిళల ఆర్కైవులనుండి అవి వచ్చాయి. గ్రేట్ బ్రిటన్ ఇండిపెండెంట్ వర్కర్స్ పార్టీ కార్యదర్శి ఫెన్నర్ బ్రూక్ వే, దాన్ని కూడా మనస్సులో ఉంచుకోవాలనుకోవచ్చు. ఎందుకంటే "ఒకప్పుడు అతనికి ఆరాధ్యులైన సోషలిస్ట్ రివల్యూషనరీలు" ఇప్పుడు విప్లవ ప్రతీఘాతకులుగా జైళ్ళలో ఉండడం లేదా బహిష్కరణకు గురవడం రాజకీయ అమాయకత్వంగా అర్థం చేసుకోలేకపోయినందున, అతను సోవియట్ యూనియన్ సందర్శనకు వెళ్ళాడు. మరిన్ని వాస్తవాలను 1924 లో విఫలమైన జార్జియన్ మెన్షివిక్కుల తిరుగుబాటు వెలుగులోకి తెచ్చింది. అదేవిధంగా కీవ్ లో గత సంవత్సరం విదేశీ సామ్రాజ్యవాదుల ప్రాయోజకత్వంలో తిరుగుబాటును, హింసాత్మక చర్యలను జరపవలసి ఉన్న జార్జియన్ మెన్షివిక్కులకు వ్యతిరేకంగా జరిగిన పెద్ద విచారణలో వచ్చిన నిర్ధారణలు ఈ ఆరోపణలకు మద్దతిచ్చాయి. ఇవన్నీ

మరియు అనేక ఇతర పత్రాలు మొత్తంగా కాల్పనికత లోపించిన కమిషన్ యొక్క"కల్పిత గాధలన్నీ" బుడగలని బహిర్గతం చేశాయి. అయితే దాని ప్రాముఖ్యత ఏమిటి? "యూదులను బూడిద చెయ్యాలి" అనే నినాదం క్రింద బోల్షివిస్టు బీభత్సానికి వ్యతిరేకంగా! రెండవ అంతర్జాతీయ సంస్థ తన దుష్ప్రచారాన్ని కొనసాగిస్తుంది.

వాస్తవానికి! అయితే, తన తుంటరి పనులకు ట్రాట్స్కీ పేరును వాడుకోవడం రెండవ అంతర్జాతీయ సంస్థకు చాలా ఇబ్బందికరమైన దుష్ప్రభావాన్ని తెస్తుంది. అక్టోబరు విప్లవంలో నిర్వాహకుడిగా, ప్రత్యేకించి విజయవంతమైన ఎర్ర సేన నిర్వాహకునిగా, నాయకునిగా అతని మరపు రాని విజయాలలో ట్రాట్స్కీ యొక్క అంతర్జాతీయ ప్రజాదరణ విడదీయరాని విధంగా పాతుకుని ఉంది. "ట్రాట్సకీ నిబద్ధత గల విప్లవకారుడు" అనేది ఒక్కటే వారి కల్పిత కథకు ఏకైక మద్ధతు, సాధ్యమైన అన్ని కల్పిత కథలూ సోషలిస్టులను జైలుకు పంపడానికీ, బహిష్కరించడానికి కారణమనే ఘోరమైన వాస్తవాన్ని కమిషన్ దాటిపోలేదు. ట్రాట్స్కీ యొక్క విప్లవకర గతాన్ని చూడడాన్ని తిరస్కరించి ఉండకపోతే, తమ సంఘం లోని నిందలేమీ లేకపోని సభ్యుని అంత్యక్రియలలో అతన్ని గురించి ప్రశంసలు గుప్పించే సువార్తలు చెప్పే పాస్టరు మాదిరిగా బెల్జియన్ సెనెటర్, జర్మను పార్లమెంటు సభ్యుడూ ఇప్పుడున్నట్లు ఉండేవారు కాదు. గత పది సంవత్సరాలుగా లియోన్ ట్రాట్స్కీ అభిప్రాయాలూ, అతని చర్యలూ కార్మికవర్గానికి ఎంతవరకు ప్రయోజనకరంగా ఉన్నాయనేది పరిగణనలోకి తీసుకోకుండా, వారు ఎంత దూరం వెళ్ళారో చూసుకోకుండా, వారు సంస్కరణవాద ప్రమాణం చేసేటప్పుడు చేసినట్లు వేలెత్తి హామీ ఇస్తున్నారు. అది కార్మికవర్గానికి ప్రయోజనకరమైనదనే వీరి అభిప్రాయాన్ని ఆమోదిస్తే, బలమైన ప్రతిఘటన ఇవ్వలేని, రాజకీయంగా సైనికంగా అసంఘటితంగా ఉన్న కార్మికులపైనా రైతంగం పైనా విప్లవ ప్రతీఘాత శక్తులు విజయం సాధిస్తే ఏమైఉండేది! ఎంతటి సిగ్గుమాలిన తనం!

**ఎంతటి దౌర్భాగ్యుడవయ్యా ట్రాట్స్కీ! ఎటువంటి సిగ్గుమాలిన సమూహంలో పడ్డావయ్యా! అని ఎవరైనా దాదాపు మందలించాలనుకుంటారు. కానీ ప్రతిపక్షవాదుల పోరాట కదలికలు ట్రాట్స్కీని తన గత విప్లవకర గతం నుండి, తన విప్లవ కర స్వీయ స్థితి నుండి ఎంత దూరం తీసుకు వెళ్ళాయో తెలిసిన తరువాత వెనక్కి తగ్గుతారు. శక్తివంతమైన, నిర్ణయాత్మక చారిత్రిక క్షణాల గొప్ప నాయకుడు(హీరో), గొప్ప అభినయ దక్షుడైన ట్రాట్స్కీ ఇప్పటివరకూ రాజకీయ వేదికను గౌరవ ప్రదంగా, ఆత్మగౌరవంతో వదిలిపెట్టలేదు. బూర్జువా, సంస్కరణవాద పత్రికలకు సంచలనాత్మక సాధనంగా తన స్థాయిని తానూ దిగజార్చుకున్నాడు – అతని జీవితంలో ఇది ఒక విషాదకరమైన మలుపు, నియమాలు, కార్యక్రమం వలన కట్టుబడి ఉండటం కాక విప్లవం ద్వారానే అతను కట్టుబడి ఉన్న బోల్షివిక్ పార్టీకి**

**కూడా ఇది ఒక విషాదకరమైన సంఘటన! అతను మూసపోసిన, ఇప్పుడు దానిపై శీతకన్ను వేసిన (గుడ్డిగా తిరస్కరిస్తున్న) కార్మికవర్గ నియంతృత్వానికి కూడా ఇది విషాదకరమైన సంఘటన. కార్మికవర్గ ప్రభుత్వ అధికారానికి, చట్టానికి వ్యతిరేకంగా విజ్ఞప్తితో, ప్రజాభిప్రాయం అని పిలవబడే దానికి అంటే పెట్టుబడిదారీ దేశాలలోని బూర్జువాల అభిప్రాయానికి విజ్ఞప్తి చెయ్యడంతో ట్రాట్స్కీ తన చారిత్రిక పాత్రను ముగించాడనేది వాస్తవం.**

నిజమే! ద్రోహానికి గురైన కార్మికులు పాల్గొనే విధంగా కపట నినాదాలతో తమ అల్లర్లనూ, అవమానకరమైన ప్రచారాన్ని సోషలిస్టు నిర్మాణం చేస్తున్న మొదటి దేశానికి వ్యతిరేకంగా చేస్తున్న విషయాన్ని కప్పిపుచ్చడానికి సంస్కరణవాదుల అవసరం నుండి మాత్రమే, ట్రాట్స్కీ మరియు దురదృష్టంలో చిక్కుకున్న అతని ప్రతిపక్ష మిత్రులు తమవారని రెండవ అంతర్జాతీయ సంస్థ నాయకులు డిమాండు చెయ్యడం రాలేదన్నది వాస్తవం. కార్మికవర్గ విప్లవ అగ్రగామి దళంలో ట్రాట్స్కీ వాదులు ఇకపై పోరాడరని కూడా అది చూపుతున్నది. కార్మికోద్యమం లోని మితవాద పార్శ్వం వైపు వారు వెళ్ళారు. ప్రపంచ విప్లవం కోసం నిర్మించిన గోడకు ఆవలివైపున వారు నిలబడి ఉన్నారు. బోల్తాపడిన, మెత్తపడిన, వారిని తప్ప మరెవ్వరినీ, లెనిన్ మాటలనూ, మార్క్సిస్టు మౌలిక సూత్రాలను జపించడం మోసపుచ్చలేవు. ప్రపంచ విప్లవం యొక్క సోషలిజం నిర్మాణంలో కార్మికవర్గ నియంతృత్వం ఎదుర్కొంటున్న సమస్యలతో ముఖాముఖిలో ట్రాట్స్కీ, అతని సమూహం యొక్క స్థానం సంస్కరణవాదులకు, ప్రత్యేకించి వారి రష్యన్ అవతారం 'మెన్షివిక్కుల'కు చాలా దగ్గరగా ఉంది. వాస్తవానికి నిర్ణయాత్మక ఆలోచనా సరళిలో అవి ఏకీభావంతో ఉన్నాయి.

ప్రధాన దిశను ఇచ్చే పునాది,కార్మికవర్గ నియంతృత్వం మరియు సోషలిస్టు నిర్మాణం ఉన్న పార్టీతో సైద్ధాంతిక ఐక్యతను కోల్పోయినందున, ట్రాట్స్కీవాదులు అసంఘటితంగా ఉన్న పార్టీలోని ఐక్యతను దెబ్బతీశారు. సోవియట్ దేశం యొక్క కార్మికవర్గ నియంతృత్వ శక్తిని వారు ఇకపై సమర్థించరు కానీ దానిని కుదిపివేసి, దానిని అస్థిరపరచడానికి ప్రయత్నిస్తారు. సోషలిజాన్ని నిర్మించే చోదకశక్తుల స్థానం నుండి దానికి ప్రతిబంధకంగా మారారు. కార్మికవర్గం యొక్క అధీకృత ప్రతినిధిగా, కార్మికవర్గ నియంతృత్వానికి నాయకత్వం వహిస్తున్న, సోషలిజానికి విప్లవకర మార్పు యొక్క విజయానికి బాధ్యురాలైన, కార్మికవర్గ విప్లవ పార్టీకి ఈ పరిస్థితి భరించలేనిదిగా మారింది. కానీ, సోవియట్ దేశ ఉనికికి, కార్మికవర్గ నియంతృత్వ లక్ష్యానికి, సాధ్యమైనంత పరిమితి మేరకు సోషలిజాన్ని సాధించడం చారిత్రిక అవసరం. ట్రాట్స్కీనీ అతని అనుయాయులనూ బహిష్కరించడానికి అధికారిక సమర్థనకన్నా ఇది బలమైన కారణం; అనివార్యమైన అవసరం. రష్యా నేలలో నిజంగా సోషలిస్టు రాజ్యం

వేళ్ళూనుకున్నదా లేదా అనేదాన్ని  భయంలో, బలహీనతలో,అనుమానంలో చూడాలని అనుకోవడం, హాస్యాస్పదం. కోరికలతో కూడిన ఆలోచన అటువంటి హాస్యాస్పదతకు తండ్రి. సోవియట్ రిపబ్లిక్ వ్యవస్థ పతనం వరుస పరిణామాల ముగింపు మాత్రమే కావచ్చుకాని ఆ పతనం ప్రారంభం కాదు. కమ్యూనిస్టు పార్టీ, కార్మికవర్గ నియంతృత్వాల  బాధ్యతలను నిర్వహిస్తున్నవారు దాని (కార్మికవర్గ నియంతృత్వం) ప్రారంభాలను  చురుకైన కళ్ళతో, మంచి దూరదృష్టితో కాపాడుకోవాలి.  ఇది అది చేయవలసిన సమయం ఎప్పుడు అనేదాన్ని గురించి. రెండు సంవత్సరాల సుదీర్ఘ వర్గ విభేదాలు, ట్రాట్స్కీ చుట్టూ చేరిన సమూహం తీసుకున్న ఆఖరి చర్యల ఫలితంగా చోటు చేసుకున్న విచ్చిన్నం, బలహీనపడటం అందుకు నిదర్శనాలు. ఇటువంటి చర్యలూ, పరిణామాలూ సోషలిస్టు నిర్మాణానికి కష్టాలను మరియు ప్రమాదాలను పెంచుతాయి. సోవియట్ రాజ్యం యొక్క గౌరవాన్ని, తమ (ప్రభుత్వం) రాజ్యం  పట్ల కార్మికవర్గానికి గల సానుభూతిని తగ్గిస్తాయి, మరియు దాని శత్రువుల దూకుడును పెంచుతాయి. చాలా ప్రాశస్త్యం గల ట్రాట్స్కీ విప్లవకర గతం అతని (విమోచనకు) తప్పులను క్షమించడానికి భూమిక కాదు, విప్లవానికి వ్యతిరేకంగా అతను చేసిన నేరాలను తగ్గించే పరిస్థితులు కూడా కాదు. అందుకు భిన్నంగా అది అతని నేరాన్ని మరింత పెంచుతుంది, అటువంటి అతని గతం అతని అత్యున్నత, అచంచలమైన విధేయత పార్టీకీ, సోవియట్ రాజ్యానికీ అతన్ని బందీని చేస్తుంది.

వాస్తవానికి రాజ్యం యొక్క లక్షణం ద్వారా మాత్రమే నిజమైన సారం పొందగలిగిన, భావ ప్రకటనా స్వేచ్ఛ, ప్రజాస్వామ్య హక్కులు,మరి ఇతర వినసొంపైన ప్రత్యేక ఆలోచనల  పేరిట సోవియట్ యూనియన్లో బోల్షివిక్కుల బీభత్సం అని పిలుస్తున్న దానికి వ్యతిరేకంగా జరిపే పోరాటం కోసం రెండవ అంతర్జాతీయ సంస్థ ట్రాట్స్కీ కేసును ముందుకు నెడుతున్నది.  సిగ్గులేని కపటత్వం యొక్క ఉన్నతస్థితి ఇది. విస్తృతమైన రాజకీయ బీభత్సానికి రెండవ అంతర్జాతీయ సంస్థకు చెందిన పార్టీలవారే దోషులు, లేదా అది జరగడాన్ని వారు ఆమోదించారు; పెట్టుబడిదారీ దేశాలలో ఉన్న నిజమైన ఫాసిజాన్నుండి, తెల్లజాతి దురహంకార బీభత్సాన్నుండి “మానవత్వం యొక్క పవిత్ర సంపదను” కాపాడడానికి దాదాపు వారేమీ చేయలేదు. చరిత్ర యొక్క అజెండాపై ఈ సమయంలో అత్యంత పరిణతి చెందిన స్థితిలో ఉన్న, బూర్జువా (క్రమాన్ని) వ్యవస్థను ప్రజాస్వామ్యం ద్వారా సంస్కరించడమా లేదా కార్మికవర్గ విప్లవం ద్వారా బూర్జువా వ్యవస్థను పూర్తిగా కూల్చివేయడమా అనే అంశంపై రెండవ అంతర్జాతీయ సంస్థ యొక్క ప్రాధమిక స్థితి విషయంలో వారి ప్రవర్తనలోని కొట్టవచ్చినట్లు కనపడుతున్న ఈ వైరుధ్యం మరింత వెలుగును ప్రసరిస్తున్నది.

దాని అత్యంత ఆధునిక ఆస్ట్రో-మార్క్సిస్టు దుస్తులలో కూడా సంస్కరణ వాదానికీ మరియు లెనినిజం రూపంలో విప్లవాత్మక ఆచరణ అయిన శాస్త్రీయ

మార్క్సిజానికీ మధ్య వైరుధ్యం విషయంలో రెండవ, మూడవ అంతర్జాతీయ సంస్థలమధ్య ఉన్న సరిదిద్దలేని వైరుధ్యాన్ని కూడా ఇది ప్రకాశవంతం చేస్తున్నది. అన్ని హింసాత్మక పద్ధతులను వినియోగించి తన ఉనికిని రక్షించుకునే బూర్జువా వర్గ రాజ్య హక్కును, ఈ హక్కు యజమానులైన అల్పసంఖ్యాకులు కష్టజీవులైన అధికసంఖ్యాక ప్రజలను బానిసలుగా మార్చి దోచుకోవడాన్ని కొనసాగించే అధికారం తప్ప మరేమీ కానప్పటికీ, లోత్తైన విధేయతతో రెండవ అంతర్జాతీయ సంస్థ గుర్తిస్తున్నది(ఆమోదిస్తున్నది). తనను తాను రక్షించుకోవడానికి అందుబాటులో ఉన్న బలమైన అన్ని సాధనాలనూ కార్మికవర్గ నియంతృత్వం వివియోగించుకునే కార్మికవర్గ ప్రభుత్వ అధికారాన్ని, ఈ అధికారం తనను తాను అల్పసంఖ్యాకులైన యజమానుల దోపిడీ, బానిసత్వాల నుండి విముక్తి చేసుకోవడానికి, స్వేచ్ఛా జీవితం కొనసాగించడానికి మెజారిటీకి గల హక్కు నుండి వస్తున్నప్పటికీ ఇది (రెండవ అంతర్జాతీయ సంస్థ) అరచి గీపెట్టి శాపనార్థాలు పెడుతుంది. దీని దృష్టిలో ప్రజాస్వామ్యం పేరున బూర్జువా ప్రభుత్వం తెల్లజాతి దురహంకార (బీభత్సాన్ని) హింసని ఉపయోగించడం ఒక పవిత్ర కర్తవ్యం! సోషలిజాన్ని సాధించుకోవడానికి కార్మికవర్గ రాజ్యం యొక్క ఎర్ర(బీభత్సం)హింస మానవత్వానికి వ్యతిరేకమైన నేరం!

ప్రస్తుత అత్యవసరపరిస్థితిలో-మునుపటి విప్లవ విజయాల యొక్క ఆకర్షణీయమైన (గ్లామర్) ప్రభావం ద్వారా చేసే నమ్మక ద్రోహం ద్వారా గానీ, ప్రత్యేకత,ప్రతిభ, వ్యక్తిత్వం యొక్క విలువద్వారా అంధులను చేయడం వంటి వాటిని పరిగణనలోకి తీసుకోవడం ద్వారా కానీ – సోవియట్ ప్రభుత్వం తన అధికారాలను వినియోగించకుండా ఏ విధంగానైనా నిరోధించడాన్ని అనుమతించలేదు. ట్రాట్స్కీ, అతని మిత్రులకు వ్యతిరేకంగా కార్మికవర్గ నియంతృత్వ కత్తిని ప్రయోగించడానికి, హక్కును కలిగి ఉండడమే కాదు, అది చట్టబద్ధమైన బాధ్యతను కూడా కలిగి ఉంది. విప్లవం యొక్క గతం దాని వర్తమానానికి హానిచెయ్యడాన్ని, అది కఠినంగా, అనుభూతిరహితంగా, బాధాకరమైనదిగా అనిపించవచ్చు కాని అనుమతించలేదు. ట్రాట్స్కీ మరియు అతని బృందానికి మద్దతుగా రావడం ద్వారా రెండవ అంతర్జాతీయ సంస్థ నాయకులు కార్మికవర్గం యొక్క అమాయక, విమర్శనాశక్తి లోపించిన మనోభావాలు, దాని వర్గ స్వభావం, దాని పరిపక్వత, వర్గ స్పృహ యొక్క స్పష్టత, దాని శిక్షణ మరియు రాజకీయ పరిజ్ఞానం కన్నా బలంగా ఉన్నాయని ఊహాగానం చేస్తున్నారు. ఈ జూదం విజయవంతం ఔతుందనే ఆశతో, ఎవరి రాజకీయ కార్యకలాపాలకు వారు భయపడతారో, అన్ని విధాలా ఎవరికి సంకెళ్ళు వేయాలని ప్రయత్నిస్తారో ఆ కష్టజీవులకే పిలుపు ఇస్తున్నారు. ఇప్పుడు, అప్పుడు! ప్రజలను నిర్ణయించుకోనిద్దాం! వారి తీర్పు, రెండవ అంతర్జాతీయ సంస్థ మోసగాళ్ళకు ఘోరమైన ఓటమి. అన్ని రకాల అపవాదులూ, అనుమానాలూ ఉన్నప్పటికీ దోపిడీకి గురౌతున్న ప్రజలకోసం నిర్మిస్తున్న సోషలిస్టు రాజ్యం తన స్వంత ఒప్పించే భాషలో మాట్లాడుతుంది. ఈ క్షణంలో

(సమయంలో) తప్పనిసరిగా పెట్టుబడిదారుల వేతన దోపిడీ వలన అలసిపోయిన, రోగగ్రస్తులైన ఉత్పాదకశక్తుల ఆత్మల యొక్క చెవికి ఈ భాష ఎక్కుతుంది. "సోవియట్ యూనియన్లో బీభత్సం" అనే సిగ్గుమాలిన సంస్కరణవాదుల ఆరోపణలను లక్షలాదిమంది కార్మికులు గట్టిగా ధిక్కారంతో తిరస్కరించాలి. ట్రాట్స్కీ, రెండవ అంతర్జాతీయ సంస్థల వెనుక కార్మిక బృందం కవాతు చెయ్యదు, అందుకు బదులుగా ఏ మోసపూరిత యూనిఫారం ధరించినా పట్టించుకోకుండా విప్లవ వ్యతిరేకులందరికీ వ్యతిరేకంగా ఆ కవాతు చేస్తుంది. పెట్టుబడిదారీ దేశాల సహకారంతో విప్లవప్రతీఘాత రెండవ అంతర్జాతీయ సంస్థ చేస్తున్న దాడులకు, చాలా నిందలకు గురౌతున్న కార్మికవర్గ నియంతృత్వ దేశానికి అండగా వర్గ ప్రయోజనం, వర్గ కర్తవ్యం దృష్ట్యా కార్మికులు నిలబడాలి. ముందుండి అన్ని కమ్యూనిస్టు పార్టీలూ, ఈ లక్షలాది మందిని చైతన్యవంతులను చేసి, సమీకరించి, నిర్వహించాలీ! ఈ నూతన ఎర్రకవాతుకు, ఆసన్నమౌతున్న గొప్ప విప్లవాత్మక యుద్ధాలకు నాయకత్వం వహించడానికి అగ్రభాగాన ఉందాలి!

మాస్కో.

క్లారా జెత్కిన్ **'Trotzkis verbannung und die sozialdemokratie',బెర్లిన్, Internationaler Arbeiter-Verlag GMBH, 1928.**

*With acknowledgements to George Gruenthal and Pranjali Bandhu.*

జర్మన్ భాష నుండి ఆంగ్లానువాదం: మిలింద్ బ్రహ్మే

తెలుగు అనువాదం:యార్లగడ్డ వెంకట రావు.

*********

# Trotsky's 'Exile' and Social Democracy

***Clara Zetkin***

(17 February, 1928)

The Second International is openly mobilising against the Soviet Union, or more precisely: it is escalating once again its non-stop campaign of calumny and persecution against the State of Proletarian Dictatorship. In cahoots with Chamberlain and other leaders of global imperialism, it is trying to work in those very areas where the coercive, hounding voice of these arch-enemies of the working class is heard with mistrust and, in fact, under protest. The Second International is exhorting the international proletariat to oppose the Soviet Union. And in doing so, it is, quite in keeping with the standards of its capitalist lords and masters, clinging to the shadow of a pretext – a fiction that it has itself spun. The leaders of the Opposition in the Communist Party of the Soviet Union have surely made it very easy for the Second International to paint such a shadow before the eyes of all believing and naive souls without so much as a cleverly contrived fresh proscription method to counter the threat of "Bolshevism".

Its passionate oppositional struggles of two years against the leaders and politics of the majority were marked by a surfeit of distortions, falsifications, calumny and suspicion, which were received and further propagated abroad in the most gross, coarse and exaggerated form by the loyal band of followers of Trotsky and Zinoviev: a gift from heaven for all who hate and fear the world proletarian revolution in the Soviet Union, and are bent upon choking it to death. Actively taken up and exploited by them, the Opposition casts dirt to sully and discredit the "Stalinists" and their socialist construction, together with the party as a whole, as also the dictatorship of the proletariat, the first nation-state of workers in the world. The counterrevolutionary clan is unscrupulously pushing aside the fact that Zinoviev, Kamenev and most of the Russian Opposition leaders have fully capitulated before the resolutions of a crushing majority of the party and the verdict of the proletarian masses. They not only gave up their organisational factionalism, but also in substance retracted from all their programmatic demands, i.e. from their ideological stand vis-a-vis the political line and the socialist construction of the party leadership. Howsoever one might (eventually) judge the "lost sons" trying to return to the "father's house" of the WKP (International Communist Party), objectively speaking, their repentant reversion is important, transcending the splitting, fissuring and disintegrating oppositional forces within the Soviet Union and the International. It is crystal clear on what brittle, unsound foundation were installed the thundering batteries of the Opposition against the party leadership and its politics. The arguments of the Opposition were and are not grounded in the social reality of a working class state in an agricultural country. Trotsky and his friends in the Opposition are the only witnesses that the leading lights of the Second International

